FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం
Follow :netifocusnewsdaily
www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
హైదరాబాద్
శనివారం 7,
ఫిబ్రవరి 2026
వెల: రూ.4/-
సంపుటి: 01 సంచిక: 40
పేజీలు: 04
Published From: Hyderabad
Editor: Mankali Tharun





# తొర్రూరు అంతా 'హస్త'మయం



## బీసీలలో జోష్.. కొత్త తరానికి తెర..
## 'కారు' ఖాళీ.. కాంగ్రెస్ వైపు సీనియర్ల అడుగులు
## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం..
## తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ వారిదేనని ధీమా









తొర్రూరు ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 6:

### తొర్రూరు మున్సిపాలిటీలో ప్రచార సందడి

నెలకొంది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డుల లోని ప్రతి ఇంటిని తట్టుతున్నారు. చిరు వ్యాపారుల, కిరాణా షాపు యజమానులను కలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, పనితీరు, చేస్తున్న అభివద్ధిని చేసి ఓటు వేయమని కోరుతున్నారు. ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికను పాలకుర్తి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని శ్రమిస్తున్నారు. కేడర్‌లో జోష్ పెంచుకుంటు ముందుకు సాగుతున్నారు. ఎక్కడకు వెళ్లిన,ఏ గడపను తట్టిన ప్రజలు ఆహ్వానిస్తు మా ఓటును కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన అభ్యర్థులకు (కౌన్సిలర్లుకు) వేస్తామని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలను చూసి.. వీటిని గతంలో తామే చేసినామని బీఆరఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఆయన అనుచరులు తప్పుడు ప్రచారం చేస్తు పోస్టర్లు వేయడంతో పెద్ద ఎత్తున్న ప్రజల్లో నిరసనలు వెల్లువెత్తాయి. చేయకున్న చేసినట్లు చెప్పుకుంటు ఓట్లు అడగడం సిగ్గుచేటని కొందరు బాహటంగా చర్చించుకోవడం

మిగతా 2లో..









# తొర్రూరు అంతా 'హస్త'మయం

(మొదటి పేజీ తరువాయి)

గమనర్హం. బీఆరఎస్ పార్టీలో ప్రజాధారణ కల్గిన నేతలు లేరనే వాదన వినిపిస్తుంది. మరోపక్కా బీఆరఎస్ పార్టీలో ఉన్న సీనాయర్ నాయకులు, వారి అనుచరులు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిట్లే అని చెప్పవచ్చు. మొత్తంగా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అంతంతం మాత్రంగానే ఉంది. ఇక తొర్రూరు మున్సిపాలిటీ విషయానికి వస్తే కాంగ్రెస్ పార్టీ మంచి జోష్‌లో ప్రచారం నిర్వహిస్తుంటే.. బీఆర్ఎస్ పార్టీ వెలవెలపోతున్నట్లు తెలుస్తుంది. తొర్రూర్ మున్సిపాలిటీ  జనరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగి, ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లలో, ఇప్పటికే ఆ పార్టీ శ్రేణుల్లో ముఖాల్లో గెలుపు సాంకేతాలు కనిపిస్తున్నాయి. మూడు రంగుల జెండా.. ఝాన్సీరెడ్డి మా అండ అంటూ.. కార్యకర్తలు మాంచి హెషారులో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి సారథ్యంలో తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ పదవిని దక్కించుకుంటామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠతో నినదిస్తున్నారు. ఎక్కడకు వెళ్లినా.. ఏమూలకు పోయినా.. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకే ఓట్లు వేసి  గెలిపిస్తామని మెజార్టీ ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





















# ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చీకటిలో




థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది. నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.



# పవన్ సార్..ప్రధాని స్థాయికి ఎదిగినా ఆశ్చర్యం లేదు

## నటి నిధి అగర్వాల్ సంచలన కామెంట్స్



తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.

# సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్




కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.